


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 4 సంచిక: 242, పేజీలు - 08

సోమవారం, జనవరి 13, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఎవరి సలహాలనైనా స్వీకరిస్తాను

**- పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు**

**- తెలంగాణలో 60 శాతం ఆదాయం హైదరాబాద్ నుంచే**

**- రాష్ట్ర అభివృద్ధికి అందరూ ముందుకు రావాలి**

**- సలహాల విషయంలో భేషజాలు లేవన్న సీఎం రేవంత్**

**- తెలంగాణ కోసం ఎవరినైనా కలుస్తానన్న సీఎం**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తనకు ఎలాంటి భేషజాలు లేవని, రాష్ట్ర అభివృద్ధి కోసం ఎవరి సలహాలనైనా స్వీకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భాగ్యనగరంలో మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్‌రావు ఆత్మకథ 'ఉనిక చెన్నమనేని స్వీయ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమానికి తెలంగాణలోని అన్ని ప్రముఖ పార్టీల నేతలు హాజరయ్యారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, గవర్నర్లు బండారు దత్తాత్రేయ, హరిబాబు, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నాల లక్ష్మయ్య, ఎంపీ లక్ష్మణ్, రచయిత అందెశ్రీ, బీఆర్ఎస్ నేత బోయినపల్లి వినోద్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

**- విపక్ష నేతలైనా..**

విపక్ష నేతలైనా అవసరం ఉన్న చోట వారి అనుభవాన్ని ఉపయోగించుకుంటామని సీఎం రేవంత్ తెలిపారు. 'పాలకపక్షం, ప్రతిపక్షం కలిస్తేనే ప్రభుత్వం. సభలో పాలకపక్ష నేతకు ఎంత ప్రాధాన్యముండేదో ప్రతిపక్ష నేతకు అంతే ప్రాధాన్యం ఉండేది. కాలక్రమంలో ఆ స్ఫూర్తిని కోల్పోయాం. సభలో ఇప్పటివరకూ ఒక ప్రతిపక్ష సభ్యుడ్ని మేం సస్పెండ్ చేయలేదు. గోదావరి జలాల సద్వినియోగం కోసం విద్యాసాగర్‌రావు అనుభవం రాష్ట్రానికి అవసరం. ఫడ్నవీస్ మహారాష్ట్ర సీఎంగా ఉన్నారు. వారితో మాట్లాడి భూ సేకరణకు సహకరించాలి. తెలంగాణ ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదగడానికి కృషి చేస్తున్నాం. మెట్రో, రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో కేంద్రం సహకరించాలని ప్రధాని మోదీని కోరాను. కేంద్రం సహకరిస్తేనే రాష్ట్రాల అభివృద్ధి పూర్తవుతుంది. హైదరాబాద్ మెట్రోకు అనుమతులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. ఒకప్పుడు రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో నేడు 9వ స్థానానికి పడిపోయింది. కొన్ని రాష్ట్రాల్లో అన్ని పార్టీలు కలిసి రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడుతున్నాయి. మనం పోటీ పడాల్సింది అమరావతితో కాదు ప్రపంచస్థాయి నగరాలతో. రాష్ట్ర అంశాలపై ఇక్కడ కూడా అన్ని పార్టీలు కలిసి పని చేద్దాం.' అని సీఎం పిలుపునిచ్చారు.

**- భిన్నాభిప్రాయాలు ఓకే కానీ..**

నేతల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చని కానీ మనస్పర్థలు మాత్రం రాకూడదని హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. విద్యాసాగర్‌రావుతో 40 ఏళ్లు కలిసి పని చేశానని చెప్పారు. రాష్ట్రంలో ఏబీవీపీ, బీజేపీ ఎదుగుదలకు ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. గోదావరి జలాలు మళ్లిస్తే తప్ప తెలంగాణ బతుకు లేదని ఎన్నో ఏళ్ల క్రితమే విద్యాసాగర్‌రావు చెప్పారని గుర్తు చేశారు. రాయలసీమకూ

2లో..

## బీజేపీ గెలిస్తే మురికి వాడలన్నీ మటాష్

**- జోస్యం చెప్పిన అరవింద్ కేజ్రీవాల్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశరాజధాని ఢిల్లీలో మరికొన్ని రోజుల్లోనే అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. డిసెంబర్ 7వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదల అయింది. ఫిబ్రవరి 5వ తేదీనే పోలింగ్ కూడా నిర్వహించబోతున్నారు. ఈక్రమంలోనే ప్రధాన పార్టీలు అన్నీ పెద్ద ఎత్తున హామీలు ఇస్తూ ఓటర్లను ఆకర్షించే పనిలో ఉన్నారు. మరోవైపు ఇతర పార్టీలను తక్కువ చేసేందుకు ఒకరిపై ఒకరు విపరీతమైన నేరారోపణలు చేసుకుంటున్నారు. తాజాగా ఆమ్ ఆద్మీ పార్టీ

2లో..

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుపై కీలక ప్రకటన

**- ప్రతి నిరుపేదకూ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి**

**- స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ**

**- కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కొత్త రేషన్ కార్డుల జారీతో పాటు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుపై తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. గత కొన్ని నెలలుగా కొత్త రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం గ్రౌండ్ వర్క్ చేసింది. అదే విధంగా అర్హులైన నిరుపేదలకు

2లో..




## గ్రీన్ ఎనర్జీ హబ్‌గా ఏపీ

**-తిరుచానూరులో పైప్ లైన్ గ్యాస్ ప్రారంభం**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ త్వరలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారుతుందని భవిష్యత్తులో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తులు ఎగుమతి చేస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. తిరుచానూరులో ఇంటింటికీ పైప్ లైన్ ద్వారా గ్యాస్ పంపిణీ పథకాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఓ ఇంట్లో స్టవ్ వెలిగించి టీ పెట్టారు. పైప్ లైన్ గ్యాస్, సిలిండర్ గ్యాస్ మధ్య తేడా గురించి వినియోగదారుడిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సీఎం వెంట మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, స్థానిక నేతలు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. గ్రీన్ ఎనర్జీ వల్ల అనేక ఉపయోగాలున్నాయని రాష్ట్రంలో 99 లక్షల కుటుంబాలకు గ్యాస్ సరఫరా చేసేలా ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. 'ఏపీకి పుష్కలంగా సహజ వనరులున్నాయి. హైవేలు, సముద్రతీరం, పోర్టులు, విమానాశ్రయాలు ఉన్నాయి. ఇంటింటికీ గ్యాస్ సరఫరాకు 5 కంపెనీలను సంప్రదించాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంగా పని చేస్తున్నాం.' అని పేర్కొన్నారు.




**- పీ 4 విధాన పత్రం విడుదల**

మరోవైపు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారు పీ-4 (పబ్లిక్ - ప్రైవేట్ - పీపుల్ - పార్టనర్ షిప్) విధానంలో భాగస్వాములు కావాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మనతో పాటు మన చుట్టూ ఉన్న వారు బాగుండడమే పండుగ అని ప్రతి ఇంట్లో పండుగ శోభ వికసించాలని ఆకాంక్షించారు. ఆర్థిక అసమానతలు తొలగి సమాజంలో ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగుపడినప్పుడే అందరి ఇళ్లల్లో సుఖ సంతోషాలు వెల్లివిరుస్తాయని అన్నారు. ఇందులో భాగంగానే పీ 4 విధానం ప్రతిపాదించామని అందులో అంతా భాగస్వాములు కావాలని అన్నారు. ఆరోగ్యం, ఆదాయం,

2లో..

## రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయి

**- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయని, అందువల్లే మైనారిటీలపై ఆయన వివక్ష చూపుతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. తాజాగా ఎమ్మెల్సీ కవిత సైతం మైనారిటీ ఎజెండాతో సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ లో ఉన్నాయని, మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేసినా వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము చేసిందన్నారు.

**- బీఆర్ఎస్ హయాంలో మత కల్లోలాలు జరగలేదు**

నిజామాబాద్‌లో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ రెండు పర్యాయాలు అధికారంలో ఉన్నప్పటికీ, సీఎంగా కేసీఆర్ హయాంలో తెలంగాణలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే పలుచోట్ల మతకల్లోలాలు జరిగాయి. వీటిని నిరోధించడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? గంగా జమునా తెహజీబ్ లా ఉన్న తెలంగాణలో ప్రజల మధ్య చిచ్చుపెడుతోంది కాంగ్రెస్. మైనారిటీలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ విస్మరించింది.

**- చెవేళ్ల డిక్లరేషన్ ఏమైంది.?**

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు చేస్తామని ప్రకటించి, ఓట్లు పడ్డాక మైనార్టీలను కాంగ్రెస్ పక్కనపెట్టింది. ఏడాది పూర్తయినా మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది ? మైనారిటీ డిక్లరేషన్ ను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం. బడ్జెట్‌లో మైనారిటీలకు కేటాయించిన మొత్తంలో కనీసం 25 శాతం

2లో..

## కౌశిక్ రెడ్డి VS సంజయ్ కుమార్

**- కరీంనగర్ కలెక్టరేట్ సమావేశం రసాభాస**

**- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మధ్య గొడవ**

**- మంత్రుల సమక్షంలోనే వివాదం**

**- పాడి కౌశిక్ రెడ్డిని బయటకు లాక్కెళ్లిన పోలీసులు**



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్టు రెండు పార్టీల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతుంది. తాజాగా కరీంనగర్ కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశం రసాభాసగా మారింది. జగిత్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, హుజూరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అది కాస్త ముదిరి ఇరువురు పరస్పరం తోసుకోవడంతో ఒకసారిగా కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పార్టీ నేతల మధ్య కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కరీంనగర్ కలెక్టరేట్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతుండగా హుజూరాబాద్

2లో..

## శ్రీవారి భక్తుల ప్రాణాలకు విలువ ఇదేనా?

**- క్షమాపణ అంటూ రాజకీయ డ్రామా చేస్తున్నారు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ప్రపంచ ప్రఖ్యాతి చెందిన టీటీడీ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తొలిసారిగా తొక్కిసలాట జరిగి ఆరుగురు భక్తులు ప్రాణాలు కోల్పోతే బాధ్యుల విషయంలో కూటమి ప్రభుత్వ తీరు అత్యంత దుర్మార్గమని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మండిపడ్డారు. ఈ విషయంలో సీఎం చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా విమర్శలు గుప్పించారు. 'జనవరి 6వ తేదీ నుంచి 8వ తేదీ మధ్యాహ్నం వరకూ పోలీసులు అందరినీ తన కుప్పం కార్యక్రమంలో పెట్టుకోవడం సహా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. టీటీడీ కార్యకలాపాలు, వ్యవహారాల మీద పూర్తి నియంత్రణ ఉన్న టీటీడీ బోర్డు ఛైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో సహా, స్థానిక కలెక్టర్, ఎస్పీల నిర్లక్ష్యమే తొక్కిసలాటకు కారణంగా తేలిన నేపథ్యంలో,

2లో..






# పోర్టబుల్ గ్రిల్.. చికెన్, మటన్






ఒక ప్రత్యేకమైన సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపేవి నోరూరించే పసందైన రుచులే. స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో లాంగ్ డ్రైవ్‌కి వెళ్లినప్పుడు.. అలాంటి రుచులను అందిస్తూ ఆ సందర్భాన్ని అమృత జ్ఞాపకంగా మిగిల్చేదే.. ఈ లగేజ్ స్టయిల్ పోర్టబుల్ గ్రిల్. దీన్ని మన లగేజ్‌తో పాటు వెంట తీసుకెళ్తే చాలు, రుచుల పంట పండినట్లే. ఇందులో ఎలాంటి వంటైనా నిమిషాల్లో రెడీ అవుతుంది. చికెన్, మటన్ వంటి వాటినీ రకరకాలుగా గ్రిల్ చేసుకోవచ్చు. నచ్చిన విధంగా టోస్ట్ చేసుకోవచ్చు. చిత్రంలో కనిపిస్తున్న ఈ మెషిన్‌ని ఓపెన్ చేసుకోవడం, క్లీన్ చేసుకోవడం చాలా సులభం. ఇది చూడటానికి సూట్‌కేస్‌లా ఉంటుంది. మేకర్ ముందు భాగంలో రెండు రెగ్యులేటర్స్ ఉంటాయి. ఇది గ్యాస్ సాయంతో పనిచేస్తుంది. చిన్న గ్యాస్ సిలెండర్‌ని కూడా సెట్ చేసుకోవచ్చు. గ్రిల్ ప్లేట్స్ మార్చుకోవచ్చు. ఈ మేకర్ లోపల రెండు స్టెయిన్ లెస్ స్టీల్‌తో రూపొందిన గ్యాస్ స్టవ్‌లు అమర్చి ఉంటాయి. దీని మూత ఒకవైపు మేకర్‌కి అటాచ్ అయ్యుంటుంది. దాంతో సూట్‌కేస్‌ను తెరిచినట్లుగా ఓపెన్ చేసుకోవచ్చు. తేలికగా అటూ ఇటూ కదపడానికి ఒకవైపు రెండు చక్రాలు ఉంటాయి. మరోవైపు డివైజ్ మొత్తాన్ని పట్టుకునే హ్యాండిల్ ఉంటుంది. అదే మెషిన్ నిలబడటానికి స్టాండ్‌గా కూడా ఉపయోగపడుతుంది. ఇరువైపులా కూరగాయలు కట్ చేసుకోవడానికి, ఉప్పు, కారం డబ్బాలు పెట్టుకోవడానికి స్పెషల్ ప్లేట్స్ అమర్చి ఉంటాయి.

# నోరూరించే కొండ మామిడి.. దీని ప్రత్యేకత ఏమిటంటే?



రాజవొమ్మంగి(అల్లూరి సీతారామరాజు జిల్లా): తూర్పు కనుమ అడవుల్లో ఈ కాలంలో ప్రకృతి సిద్ధంగా విరివిగా కనిపించే కొండమామిడి కాయలు అంటే ఇష్టపడని వారుండరు. ఇవి పక్వానికి వచ్చి పండుగా మారేందుకు మరో 20 రోజులు పడుతుంది. రైతులు సాగు చేసే సాధారణ రకాలకు సంబంధించి దిగుబడి గణనీయంగా పడిపోయింది. కలెక్టర్, బంగినపల్లి, రసాల రకాలకు చెంది కాపు ఏటా కన్నా ఈ ఏడాది బాగా తగ్గింది. అక్కడక్కడ కలెక్టర్ రకం కాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. అయితే అటవీప్రాంతంలో మాత్రం అడవి మామిడి చెట్లు మాత్రం విరగ్గాశాయి. పక్వానికి రాగానే వాటికవే చెట్ల పైనుంచి నేలరాలతాయి. మంచి సువాసనతో నోరూరించే ఈ పండ్లను తినేందుకు పిల్లలు పెద్దలు ఎంతో ఆసక్తి చూపుతారు. పండ్లు కాయలు ఆకుపచ్చ రంగులోనే ఉండటం వీటి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధంగా లభించే ఈ మామిడి పండ్లకు స్థానికంగా మంచి గిరాకీ. ఏమాత్రం పచ్చిగా ఉన్నా నోట్లో పెట్టలేనంత పుల్లగా వుంటాయి. పీచు ఎక్కువ. గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. వేసవిలో పిల్లలు ఈ చెట్ల కిందనే ఎక్కువ సమయం గడుపుతారు. మండలంలోని కిమ్మిలిగెడ్డ, అమ్మిరేఖల, కొత్తవీధి, లోదొడ్డి తదితర లోతట్టు ప్రాంతాల్లో కొండమామిడి చెట్లకు కొదవలేదు. కిమ్మిలిగెడ్డ సమీపాన రక్షిత అడవుల్లో ఇవి గుబురు గుబురుగా, ఎత్తుగా పెరిగి కనిపిస్తాయి. కొండమామిడి కాయలు ఆవకాయకు బాగుంటాయని చెబుతుంటారు. ఈ కాయలకు టెంక పెద్దది, గుజ్జు పీచు కట్టి ఉన్నందున ముక్కలు బాగా వస్తాయని, పులుపు ఎక్కువ కనుక ఆవకాయ పచ్చడికి శ్రేష్టమని గృహిణులు చెబుతారు. సాధారణ మామిడి రకాలు అందుబాటులో లేని కారణంగా ఈ ఏడాది ఇక కొండమామిడి కాయలపైనే ఆధారపడాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

# కీళ్ల నొప్పులా.. ఈ పండ్లు తిన్నారంటే



నేటి కాలంలో 30 ఏళ్లు దాటితే చాలు కీళ్ల నొప్పులు ప్రారంభమవుతున్నాయి. ఈ పరిస్థితిలో వాటిని ఎదుర్కోవటానికి చాలామంది చాలా చిట్కాలు పాటిస్తున్నారు. కానీ ఎటువంటి ఫలితాలు ఉండటం లేదు. కానీ ఆహారంలో ఈ మూడు పండ్లను చేర్చుకుంటే మంచి ఉపశమనం ఉంటుంది. ఆ పండ్లేమిటంటే...కీళ్లనొప్పులను తగ్గించే పండ్లునారింజ: రోజూ నారింజను తినడం వల్ల శరీరంలో నీటి కొరత తీరుతుంది. ఇందులో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లనొప్పులని తగ్గించడంలో సహాయపడుతుంది. ద్రాక్ష: వీలయినంత వరకు ద్రాక్షపండ్లను తీసుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. చిన్నప్పటినుంచి పిల్లలకి ద్రాక్ష పండ్లను తినిపించడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పుచ్చకాయ: వేసవి కాలంలో పుచ్చకాయ తినడం అన్ని విధాల శ్రేయస్కరం. దీనివల్ల శరీరంలో నీటి కొరత ఉండదు. తక్షణ శక్తి లభిస్తుంది. దీనిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి.

ఎండాకాలం బయటికి వెళ్లే ముందు లేదా బయటి నుంచి వచ్చిన తర్వాత పుచ్చకాయ తీసు కుంటే మంచి ఉపశమనం ఉంటుంది.

ఇందులో ఉండే పోషకాలు కీళ్ల నొప్పులని తగ్గిస్తాయి.

# రితుబెరి ఇక్కత్, ఖాదీలతో చేసిన రంగుల హంగామా చూడాల్సిందే!




వేసవిలో ఎక్కువగా వినిపించే పదం కాటన్. వేడిని తట్టుకొని, మేనికి హాయినిచ్చే సుగుణం ఉన్న ఫ్యాబ్రిక్. సింపుల్‌గా ఉండే కాటన్‌ని పార్టీవేర్‌గా మార్చుకోలేం. అనుకునేవారికి రితుబెరి కాటన్ కలెక్షన్ సరైన సమాధానం. లగ్జరీ ఫ్యాషన్ డిజైనర్‌గా పేరొందిన రితుబెరి ఇక్కత్, ఖాదీలతో చేసిన రంగుల హంగామా చూడాల్సిందే! సంప్రదాయ డిజైన్స్‌లోనే ఆధునికతను చూపడం ఈ డిజైనర్ ప్రత్యేకత. పలాజో, స్కర్ట్స్, ఓవర్‌కోట్స్, లాంగ్‌గౌన్స్‌కి రెండు మూడు రంగుల హంగులు అమర్చి చేసే మ్యాజిక్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తాయి. చేనేతలతో ఎన్ని హంగుల అమరికతో వినూత్నమైన డిజైన్స్ తీసుకురావచ్చో రితుబెరి కలెక్షన్ చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. క్రింకిల్డ్ ఖాదీ స్కర్ట్స్, ట్రౌజర్స్, ఎంబ్రాయిడీ చేసిన జాకెట్స్, లాంగ్ గౌన్స్.. కాంబినేషన్స్ చూపులను ఇట్టే కట్టిపడేస్తాయి. ఇకత్ రూపాలు ఇన్నన్ని కావు అని కళ్లకు కడతాయి. ఎక్కడ ఉన్నా ప్రత్యేకతను చాటుతాయి. విదేశాలలోనూ మన దేశీయ డిజైన్స్ ప్రత్యేకతను చాటే ఈ డిజైనర్ ఢిల్లీ వాసి. భారతదేశంలోని ఫ్యాషన్ పరిశ్రమలో సృజనాత్మకత, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి లాభాపేక్షలేని 'ది లగ్జరీ లీగ్'ని ప్రారంభించింది.

# కూల్‌గా ఉంటే హాట్‌గా, హాట్‌గా ఉంటే కూల్‌గా!

మీరు కూల్‌గా ఉంటే.. హాట్‌గా హాట్‌గా ఉంటే కూల్‌గా క్షణాల్లో మార్చేస్తుంది.



ప్రజలు ప్రతి ఏడాది మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా వస్తోంది. అంతర్జాతీయ టీ దినోత్సవం అనేది సాంస్కృతిక వారసత్వం, ఆరోగ్య ప్రయోజనాలు, టీ ఆర్థిక ప్రాధాన్యతను సెలబ్రేట్ చేసుకోవడం, తేయాకుఉత్పత్తిని రక్షించి, దాని ప్రయోజనాలను ముందు తరాలకు అందించేలా 'ఫీల్డ్ నుండి కప్పు వరకు' అనే నినాదంతో ఈ దేను నిర్వహిస్తారు.



అంతేనా వాన కురిసినా.. ఫ్రెండ్స్‌తో గాసిప్ టైం అయినా..తలనొప్పి వచ్చినా... పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నా.. అంతెందుకు పొద్దున లేవగానే మన బుర్రలో వచ్చే ఏకైక థాట్ టీ. ఫ్రెష్‌గా వేడి వేడి టీ పడందే రోజు మొదలుకాదు చాలా మందికి. టీ అంటే కేవలం ఒక రిఫ్రెష్ డ్రింకే మాత్రమేనా. కానే కాదు..అదొక సెంటిమెంట్..ఎమోషన్. ప్రతి సంవత్సరం మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అసలు మే నెలలోనే ఈ దేను ఎందుకు జరుపుకుంటారు? దీని వెనకాల హిస్టరీ ఏంటి? మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని టీ బోర్డ్ ఆఫ్



ఇండియా సూచన మేరకు భారత ప్రభుత్వం యూఎన్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్‌కి ప్రతిపాదించింది. అలా తొలి ఇంటర్నేషనల్ టీ దినోత్సవాన్ని 2005లో ఢిల్లీలో నిర్వహించారు. ఎందుకంటే చాలా దేశాలలో ఈ నెలలోనే టీ ఉత్పత్తి సీజన్ ప్రారంభమవుతుంది. తేయాకు కార్మికుల సురక్షిత పని పరిస్థితులు, సరైన వ్యాపార నిర్వహణతోపాటు తేయాకు ఉత్పత్తిని మెరుగుపరిచే పరిస్థితులపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా



ఇండియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వినియోగించే వాటిల్లో టీ కూడా ఒకటి. 2007లో టీ బోర్డ్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, భారత దేశంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం టీలో 80 శాతం ఇండయన్సే వినియోగిస్తున్నారు. ఇక్కడ 5వేల సంవత్సరాలకు పైగా టీ మూలాలు విస్తరించి ఉన్నాయట. టీ అంటే ఒక భావోద్వేగం. సంతోషమైనా, ఉత్సాహమైనా, అలసిపోయినా సందర్భం ఏదైనా బెస్ట్ ఫ్రెండ్ టీ. దానికి చిట పట చినుకుల్లో పకోడీ తోడైతే ఆహా ఆ రంగు రుచి వాసనలతో మరో ప్రపంచంలో విహరిస్తాం. లక్షల మందికి ఉపాధినందిస్తున్న ఈ తేనీటిని సందర్భాన్ని బట్టి ప్రాంతాన్ని బట్టి దీనిని అనేక విధాలుగా తయారు చేయవచ్చు. వీటిలో కొన్ని కాశ్మీరీ కహ్వా, అల్లం టీ, తులసి టీ, సులైమాని టీ, రోంగా టీ, మసాలా టీ, లెమన్‌గ్రాస్ టీ, గ్రీన్ టీ. బెల్లం, మిరియాల టీ, అబ్బో.. ఈ లిస్ట్ చాలా పెద్దది.

మన బాడీ డిటాక్స్ చేసుకోవడానికి కూడా రకరకాల టీలు ఉపయోగపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు , యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థాల సంపూర్ణ మిశ్రమం టీ. హల్దీ టీ రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయాన్ని శుభ్రపరిస్తే.. తేనె నిమ్మకాయ అల్లం దట్టించిన టీ గొంతు నొప్పి , జలుబుకు చక్కటి




చిట్కా. అలాగే హనీ లెమన్ జింజర్ టీ, ఆమ్లా అల్లం టీ ద్వారా విటమిన్ సీ దొరుకుతుంది. దీంతో బరువు తగ్గించుకోవచ్చు. డిటాక్స్ డైట్‌లో అల్లం అజ్వైన్ లెమన్ టీ, జింజర్ అజ్వైన్ లెమన్ టీ చేర్చుకుంటే బరువు తగ్గే ప్రక్రియ వేగవంత మవుతుందని నిపుణులు కూడా నమ్ముతున్నారు. మరోవైపు సాహసికుడు,టీ ప్రేమికుడు, ఆండ్రూ హ్యూస్ చరిత్రలో అత్యధిక టీ పార్టీని నిర్వహించిన ఘనత సాధించారు. బ్లాక్ , గ్రీన్ టీ, పిప్పరమెంటు,



చమోమిలే వంటి టీలను ఆయన అందించారట. నేపాల్‌లోని మౌంట్ ఎవరెస్ట్ క్యాంప్ 2, మే 5, 2021న 6,496 మీటర్ల ఎత్తులో, ఆండ్రూ 15 మంది అధిరోహకుల బృందంతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. మరి మీరు కూడా మంచి టీ పార్టీతో మీ స్నేహితులతో ఇంటర్నేషనల్ టీ డేని ఎంజాయ్ చేయండి.

## తోతాపురి మామిడికాయలు, అరకేజీ బెల్లం..

### సింపుల్‌గా ఇలా ఆవకాయ పెట్టేయండి!



– బెల్లం ఆవకాయను ఇష్టపడే వారు చాలా మందే ఉంటారు. మరి ఈ వంటకం ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందామా!

**బెల్లం ఆవకాయ తయారీకి కావలసినవి:** తోతాపురి మామిడికాయలు ఐదు. బెల్లం అరకేజీ నువ్వులనూనె పావుకేజీఆవాలు పావు కేజీ, కారం కప్పు, ఉప్పు కప్పు, మెంతులు రెండు టీస్పూన్లు, పసుపు రెండు టీస్పూన్లుఇంగువ అరటీస్పూను తొక్కతీసిన వెల్లుల్లి రెబ్బలు కప్పు. **బెల్లం ఆవకాయ తయారీ విధానం** ముందుగా మామిడి కాయలను శుభ్రంగా కడిగి పొడిగా తుడుచుకోవాలి. కాయల్లో జీడి తీసేసి ముక్కలు చేసుకోవాలి. టెంకపైన ఉన్న జీడిపొరను తీసేసి శుభ్రంగా తుడవాలి. ఆవాలు, మెంతులను గంటపాటు ఎండబెట్టి పొడిచేసుకోవాలిఇప్పుడు పెద్ద గిన్నెతీసుకుని ఆవపొడి, పసుపు, మెంతి పిండి, కారం, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు బెల్లాన్ని సన్నగా తురిమి వేయాలి. దీనిలో ఇంగువ కూడా వేసి చక్కగా కలపాలి. ఇప్పుడు మామిడికాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి చేతితో కలపాలి. తర్వాత కొద్దిగా ఆయిల్ తీసి పక్కనపెట్టి, మిగతా ఆయిల్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పొడి జాడీలో వేసి పైన మిగతా ఆయిల్ వేయాలి. మూడు రోజుల తరువాత పచ్చడిని ఒకసారి కలపాలి, జాడీలో నిల్వచేసుకోవాలి.

# సంస్కారాలు



గృహస్థు పాటించాల్సిన సంస్కారాల గురించి మనకు మన ప్రాచీన మహర్షులు గృహ్య సూత్రాల రూపంలో, కొన్ని వేల సంవత్సరాల క్రితమే చెప్పి ఉన్నారు. సంస్కారం అంటేనే సంస్కరించునది అని అర్థం. అంటే, ఈ సంస్కారాలు పాటించడం ద్వారా మనిషి సంస్కారవంతుడు అగుచున్నాడు. ఏవిధంగా అయితే మట్టిలో ఇతర ఖనిజలవణాలతో కలిసిపోయి దాదాపుగా మట్టిలాగే దొరికిన బంగారం, సంస్కరించబడి, అనుభవయోగ్యమైన సువర్ణంగా, ఆభరణాలుగా మారుతుందో, అలాగే మనిషి కూడా సంస్కారాలు పాటించడంద్వారా ఉన్నతమైన జీవన విధానాన్ని, పరిపక్వమైన మానసికస్థితిని పొందుచున్నాడు. తద్వారా సమస్తజనాలూ సుఖసంతోషాలతో నివసించగలిగేలా క్రమశిక్షణతో కూడిన నడవడికగల ఒక సర్వోన్నత ధార్మికసమాజాన్ని నిర్మించగలిగాడు. సంస్కారాల సంఖ్యగురించి అభిప్రాయ భేదాలున్నా, లోకంలో ప్రాచుర్యంపొందినవి మాత్రం పదహారే. ఈ పదహారు రకాల సంస్కారాల గురించి, అవి అనుసరించాల్సిన సమయాల గురించి, వాటి విధానాల గురించి, ఈ వ్యాసంలో క్లుప్తంగా తెలుసుకుందాం. మనిషికి ఈ సంస్కారాలు జరిగినట్లుగా మనకంటికి ఏమైనా మార్పులు కనిపిస్తాయా? అంటే కొన్ని సంస్కారాల తాలూకు మార్పులు కంటికి కనిపిస్తాయి, కొన్ని కనిపించవు. ఎందుకంటే, కొన్ని సంస్కారాలు శరీర సంబంధ వేషభాషలలో మార్పులు తీసుకొస్తే, కొన్ని సంస్కారాలు మానసిక పరిపక్వతనీ, ఉన్నతమైన ఆలోచనావిధానాన్నీ, సామాజిక శ్రేయస్సును కలిగిస్తాయి. శరీర సంబంధ మార్పులు కంటికి కనిపిస్తాయి, కానీ మానసికమైన మార్పులు మాత్రం వారి ప్రవర్తనలో, మాట్లాడే విధానంలో, ఎదుటివారిని గౌరవించే తీరులో, వారు తీసుకునే నిర్ణయాలలో ప్రతిబింబిస్తాయి. ఏది ఏమైనా, 'వస్త్రేణ వపుషా వాచా విద్యయా వినయేనచ వకారైః పంచభిర్యుక్తః నరోభవతి పూజితః' అను ఆర్యోక్తిని అనుసరించి, ఒక వ్యక్తి గౌరవించబడాలంటే, పంచవకారాలైన వస్త్రం, వేషభాషలు, విద్యా వినయాలను పాటించాలి. వాటిని నేర్పించేది కూడా ఈ సంస్కారాలే. గర్భాధానం మొదలుగాగల పదిహేను సంస్కారాలు మనిషి జీవించి వుండగా జరిపించేవి కాగా, పదహారవ సంస్కారమైన అంత్యేష్టిమాత్రం మనిషి మరణించిన తరువాత జరిపించేది.

ఇది మానవశరీరాన్ని అగ్ని మొదలైన పంచభూతాలకు హవిస్సుగా అర్పించే పరమ పవిత్రమైన సంస్కారంగా శాస్త్రాలు పేర్కొన్నాయి. దాదాపుగా ప్రతి సంస్కారమూ అగ్నిని ఆధారంగాచేసుకునే జరపాలని సమస్త గృహ్యాశాస్త్రాలూ చెప్తున్నాయి. సంస్కారాల వలన సంస్కరింపబడి, దయ ఓర్పు మొదలైన ఆత్మగుణాలు కలిగినవారు పరమపదాన్ని పొందుతారని స్మృతులు చెప్తున్నాయి. సంస్కారాల వరుసక్రమంలో అభిప్రాయ భేదాలున్నా, దాదాపుగా అందరూ అంగీకరించిన వరుసక్రమాన్ని అనుసరించే వాటిని వివరించడం జరుగుతుంది.

# వజ్రాల సీతాకోక చిలుకల బ్యాగు.. విలువెంతో తెలుసా!



రోమ్: సాధారణంగా ఓ హ్యాండ్ బ్యాగు ఖరీదు 500 రూపాయల నుంచి ప్రారంభమై వేలల్లో ఉంటుంది. ఇక కొన్ని ప్రత్యేకమైన బ్రాండ్స్‌కు చెందిన ఫ్యాషన్ హ్యాండ్ బ్యాగుల విలువ లక్షల్లో ఉంటుంది. కానీ ఇటలీకి చెందిన ఓ బ్యాగుల కంపెని ఇటివల తయారు చేసిన బ్యాగు విలువ తెలిస్తే అందరూ నోళ్ళు వెల్లబెట్టాల్సిందే. అలిగేటర్(మొసలి జాతికి చెందిన) చర్మంతో తయారు చేసిన ఈ చిన్న బ్యాగు విలువ రూ. 53 కోట్లు అంట. దీంతో ప్రస్తుతం ఇది ప్రపంచంలోని అంత్యంత ఖరీదైన బ్యాగు అయ్యింది. అయితే దానికి ఎందుకు అంతా ఖరీదు అని ఆలోచిస్తున్నారు. ఎందుకంటే ఈ బ్యాగును వజ్రాలు, మరకత మాణిక్యాలతో పాటు విలువైన రాళ్లతో అలంకరించారు. దీనిని బోరిని మిలానేసి అనే లగ్జరీ లెదర్ హ్యాండ్ బ్యాగుల కంపెనీ తయారు చేసింది. చూడగానే కళ్లు చెదరిలా తయారు చేసిన ఈ బ్యాగును అలిగేటర్ చర్మంతో తయారు చేసిన ఈ బ్యాగుపై తెల్లరంగు బంగారంతో తయారు చేసిన 11 సీతాకోక చిలుకలను అమర్చారు. ఈ సీతాకోక చిలుకలపై మొత్తం 30 క్యారట్ల వజ్రవైఢూర్యాలు, అరుదైన మరకత మాణిక్యాలను పొదిగారు. అయితే ఈ బ్యాగు తయారు చేసేందుకు దాదాపు 1000 గంటలకు పైగా సమయంలో పట్టిందని ఈ సంస్థ వెల్లడించింది. దీనితోపాటు ఇలాంటివే మరో రెండు బ్యాగులను కూడా ఈ సంస్థ తయారు చేసింది. కాగా ఖరీదైన ఈ హ్యాండ్ బ్యాగులను మహాసముద్రాల కాలుష్యంపై అవగాహన కలిగించేందు కోసమే తయారు చేసినట్లు బోరిని మిలానేసి సంస్థ తెలిపింది.

వీటి అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బును సముద్ర కాలుష్య నివారణకు వినియోగిస్తామని ఈ సంస్థ వెల్లడించింది. అయితే దీనిని ఇంతవరకు ఎవరూ ఖరీదు చేయలేదని ఆ సంస్థ పేర్కొంది. ప్రపంచలోనే అంత్యంత ఖరీదైన ఈ బ్యాగును ఏ సంపన్నులు సొంతం చేసుకుంటారో వేచి చూడాలి.

# పుష్కరతుంగ... భద్రగంగ



జలాన్ని దేవతా రూపంలో తల్లిగా భావించి పూజించడం హిందువుల సంప్రదాయం. నదీస్నానాలు, కోనేటి స్నానాలు, మంగళ స్నానాలు, సముద్ర స్నానాలు... అలాగే తీర్థ యాత్రలు, పుణ్య క్షేత్రాలు దర్శనం... సమస్తం నీటితో ముడిపడి వున్నాయి. నదీ స్నానాలలో పుష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. సకల జీవరాశులకు ప్రధానమైన జలస్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. 'తుంగే పానీ.. గంగే స్నానే' అన్నది ఆర్యోక్తి. గంగానదిలో స్నానం చేస్తే ఎంత పుణ్యం వస్తుందో తుంగభద్ర జలాలు తాగితే అంతే పుణ్యం వస్తుందని దీనికి అర్థం! అసలు తుంగభద్ర నది ఎలా ఏర్పడిందో తెలుసుకుందాం. హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి సముద్రంలో వేయగా శ్రీ మహావిష్ణువు వరాహావతారమెత్తి తన కోరలతో భూమిని సాగరం నుండి పైకెత్తి సర్వజీవులనూ రక్షించాడు. తుంగ (ఎత్తు) నుండి రావడం వల్ల తుంగానదిగానూ, హిరణ్యాక్షుని సంహరించే సమయంలో వరాహరూపుడైన విష్ణువు కుడి కోర నుండి కారిన లాలాజలం భద్రానదిగానూ ఉద్భవించాయి.పుష్కరాలు జరిగే 12 నదులలో తుంగభద్ర ఒకటి. రాష్ట్రంలో చివరి తుంగభద్ర పుష్కరాలు 2008 లో జరిగాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి తుంగభద్ర పుష్కరాలు ఇవే. నవగ్రహాల్లో ఒకటైన గురు గ్రహం సంవత్సరానికి ఒకసారి చొప్పున 12 రాశుల్లో పరిభ్రమిస్తుంటుంది. బృహస్పతి మకరరాశిలో ప్రవేశించే సమయంలో తుంగభద్ర నదికి పుష్కరాలు నిర్వహిస్తారు. ఈ పుష్కరాలు జరిగే 12 రోజుల్లో ముక్కోటి దేవతలు ఆ నదిలో కొలువై ఉంటారని, ఈ సమయంలో ఆ నదిలో స్నానమాచరించిన వారి పాపాలు తొలిగి.. పుణ్యం సిద్ధిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి.ప్రముఖ దేవాలయాలను తాకుతూ వెళుతున్న తుంగభద్ర..కర్ణాటక: శృంగేరి (చిక్మగుళూరు), పంపావతి దేవాలయం(కంప్లి), హరిహరేశ్వర దేవాలయం(హంపి).ఆంధ్రప్రదేశ్: రాఘవేంద్రస్వామి ఆలయం, (మంత్రాలయం), శివరామాలయం (గుంద్రేవుల).తెలంగాణ: సంతాన వేణుగోపాలస్వామి ఆలయం (వేణిసోంపురం), వైకుంఠ నారాయణ స్వామి ఆలయం (రాజోళి), సూర్యనారాయణ స్వామి ఆలయం (పుల్లూరు), జోగుళాంబ, బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలు (అలంపూర్), సంగమేశ్వరాలయం. తుంగ, భద్ర నదులు కలసి కర్ణాటక రాష్ట్రంలోని పశ్చిమ కనుమల నుంచి ప్రవహిస్తాయి. ఈ రెండు నదులు కలిసి తుంగభద్ర నదిగా మారి.. కర్ణాటకలో కృష్ణా పరివాహక ప్రాంతం మీదుగా ప్రవహిస్తూ.. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లా కౌతాళం మండలం మేళగనూరు వద్ద ప్రవేశిస్తుంది. తెలంగాణలో జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ మండలం కుట్కనూరు వద్ద తుంగభద్ర రాష్ట్రంలోకి ప్రవేశిస్తుంది. అనంతరం పులికల్, రాజోళి, పుల్లూరు మీదుగా సాగుతూ నదీతీరంలో కొలువైన దేవతల పాదాలను అభిషేకిస్తూ.. సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో కలుస్తుంది. తుంగభద్ర నది రాష్ట్రంలో ప్రవేశించిన తర్వాత సుమారు 90 కిలోమీటర్ల మేర ప్రవహించి సంగమేశ్వరం వద్ద కృష్ణానదిలో సంగమం అవుతున్నది. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురువడంతో తుంగభద్ర నది జలకళను సంతరించుకుంది.

# చేపలో ఎన్ని పోషాకాలున్నాయో.. తెలుసా...?

హైదరాబాద్ : చేపల పులుసే కాదు, చేపల వేపుడు కూడా అద్భుతంగానే ఉంటుంది. అయితే ఏదో ఒక రూపంలో చేపలను వారంలో కనీసం 2 లేదా 3 సార్లు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.వయస్సు మీద పడడం వల్ల ఎవరికైనా సహజంగానే మతిమరుపు వస్తుంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయట పడవచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందట. జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు.–చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా, గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. –చేపలను తరచూ తినడం వల్ల వాటిల్లో ఉండే డోపమైన్, సెరొటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది. –చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఓ అధ్యయ వివరాలను ప్రచురించారు.



# మాయమైతున్న సంక్రాంతి పండుగ సంబురాలు

- ఇంటి ముందు పడని రంగు రంగుల ముగ్గులు
- గొబ్బెమ్మల గల గలలేవీ
- గంగిరెద్దుల విన్యాసాలకు కరువు
- సంస్కృతిని మరిచిన గ్రామాలు, పట్టణాలు
- గ్రామీణ ప్రాంతాల్లోనూ ఆదరణ కరువవుతున్న ఆచార వ్యవహారాలు
- తెలంగాణ తెలుగు రాష్ట్రంలో క్రమేపీ తగ్గిపోతున్న సంబంధ బాంధవ్యాలు
- ప్రస్తుత పెద్దతరం కనుమరుగైతే..
  ప్రాచీన సంస్కృతి పుస్తకాలకే పరిమితం







**"ఒకప్పుడు సంక్రాంతి పండుగ వస్తుందంటేనే పల్లెలు ధాన్యపు రాశులతో కళకళలాడేవి. గొబ్బెమ్మలతో.. రంగవల్లులు వెలిగిపోయేవి. డూడూ బసవన్నలు అలరించే విన్యాసాలతో వీధులు పులకరించేవి. కోడి పందేల జోరు... యువతలో హుషారు... ఇవన్నీ క్రమేపీ తెరమరుగవుతున్నాయి. కాలం మారడంతో వృత్తులు కూడా మారిపోతున్నాయి. కనీస ఉపాధి కూడా కరువవుతుండడంతో పాత వృత్తులకు చాలా మంది స్వస్తి చెప్పేశారు. ఆధునిక చదువులకు ప్రాధాన్యత పెరిగి పలువురు పల్లెలు వదిలి పట్టణాలకు వలస వస్తుండడంతో తెలుగింటి సాంప్రదాయాలకు మూలమైన పల్లెలు క్రమేపీ తమ సంస్కృతీ వారసత్వాన్ని కోల్పోతున్నాయి. ఇంకొన్ని రోజులు పోతే మన ఆచార వ్యవహారాల గురించి పుస్తకాల్లో చదువుకోవాల్సిందేనని భాషా సంస్కృతి అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు"**

**మేడ్చల్(ప్రశ్న న్యూస్ )** తెలుగు రాష్ట్రాలలో సంక్రాంతి పండుగకు ఉన్న ప్రాముఖ్యతను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. భోగి, సంక్రాంతి, కనుమ.. ఈ మూడు పండుగలను కలిసి పెద్ద పండుగ లేదా పెద్దల పండుగ అని చెప్పుకుంటారు. ఒకప్పుడు సంక్రాంతి నాటికల్లా వరి పంట కోతలు పూర్తయి ధాన్యం ఇళ్లకు చేరేది. ఒక్క సీజన్ మాత్రమే కాదు గతానికి... ఇప్పటికీ సంక్రాంతి పండుగ వాతావరణంలో ఎంతో తేడా వచ్చేసింది. ఆధునికత పరిణామాల నేపథ్యంలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ముఖ్యంగా సంస్కృతి.. ఆచార వ్యవహారాల్లో స్పష్టంగా మార్పు కనిపిస్తోంది.

## గొబ్బెమ్మలు లేవు.. గంగిరెద్దులు కరువు..

ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాలలో ప్రతీ ఇంటా పశు సంపద ఉండేది. ధనుర్మాసంలో ఇంటి ముందు రంగవల్లులు పోటీలు పడి వేయడం.. చక్కటి పశువుల పేడతో గొబ్బెమ్మలు తయారు చేసి గుమ్మడి పూలతో అలంకరించి తీర్చిదిద్దేవారు. ఇప్పుడు అటువంటి అందమైన దృశ్యాలు ఎక్కడో ఒక చోట తప్పితే చాలా వరకు కరువైపోయాయి. ఇక పండుగ నెల వచ్చిందంటే చాలు.. గంగిరెద్దుల వారు తమ బసవన్నలతో గ్రామాలలో రకరకాల విన్యాసాలు చేసి అలరించేవారు. ఆదరణ తగ్గిపోతుండటంతో వారు కూడా రావడమే మానేసారు. వారి పిల్లలు కూడా బాగా చదువుకుని పైకెదగడంతో చాలా మంది ఆ వృత్తికి స్వస్తి చెప్పేశారు.

## హరిదాసుల గానం లేదు..

అలాగే సంక్రాంతి పండుగ వస్తే సందడి చేసే హరిదాసులు కనపడడం లేదు. ప్రజల నుంచి స్పందన కరువు కావడం.. ఉపాధికి సరిపడా ఆదాయం లేకపోవడంతో వారు వేరే వృత్తులు చూసుకుంటున్నారు.వారి పిల్లలను కూడా ఈ వృత్తిలో ఉండేందుకు వారు ప్రోత్సహించడం లేదు. దీంతో గతంలో ప్రతి గ్రామంలో సంక్రాంతి సీజన్లో కనపడే హరిదాసులు ఎక్కడో ఒక చోట మాత్రమే కనపడుతుండటం గమనార్హం.

## ప్రపంచీకరణ నేపథ్యంలోసాంప్రదాయాలు కనుమరుగు..

ప్రపంచీకరణ తర్వాత డబ్బు ప్రవాహం పెరిగింది. గ్రామీణ ప్రాంతాల నుంచి సైతం బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుతున్నారు. సాంప్రదాయ కులవృత్తులు చేసే వారి సంఖ్య తగ్గుతోంది. కుల వృత్తులను కూడా చాలా మంది వదిలేస్తున్నారు. దీంతో ప్రాచీన ఆచారాలు మరుగునపడి పోతున్నాయి. సినిమా.. తాజాగా సెల్ ఫోన్ ప్రభావంతో గ్రామీణ ప్రాంతాల్లో ఆదరణ పొందిన హరిదాసుల వంటి నాటక రంగం వారు ప్రత్యామ్నాయ మార్గాల వైపు దృష్టి సారిస్తున్నారు. క్రమేపీ తెలుగుదనం కలిగి ఉండే కార్యక్రమాలు పూర్తిగా కనపడవేమో అని సంస్కృతి అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గుడ్డిలో మెల్లలా కనుమరుగవుతున్న సాంప్రదాయాలను కాపాడేందుకు కొన్ని సంస్థలు,ముఖ్యంగా విద్యాసంస్థలలో సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తుండటం ఊరట కలిగించే అంశమే. మనం సైతం మన పిల్లలకు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల ఆసక్తి కలిగేలా అవగాహన కలిగించాలని ప్రత్యేకంగా నేటి దినపత్రిక సూర్య పాఠకులకు, అధికారులకు, నాయకులకు ఇలా చెప్పుకుంటూ ప్రతి ఒక్కరికి పేరుపేరునా సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.

# యంగ్ ఇండియా కే బోల్ కార్యక్రమాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి

**యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) విద్యానగర్ లోని మంత్రి పొంగులేటి కార్యాలయంలో యంగ్ ఇండియా కి బోల్ సీజన్ 5 బ్రోచర్ ను భద్రాద్రి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 5 ఏండ్లుగా యంగ్ ఇండియా కి బోల్ కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ చేపడుతోందని, ఈ కార్యక్రమం ద్వారా పెద్ద ఎత్తున యువకులను ప్రోత్సహిస్తున్నట్టు తెలిపారు. జిల్లాలోని యువత అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఈ ప్రోగ్రామ్ లో వివిధ అంశాలపై ప్రసంగాలు, చర్చలు, రీల్స్ చేయడం వంటివి ఉంటాయని చెప్పారు. ఈ పోటీలో మంచి ప్రతిభ కనబర్చిన వారికి యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా అవకాశం ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలనుకునే వారు యూత్ విత్ ఐవైసీ యాప్, వైఐకేబీ వెబ్ సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. దేశంలో యువతకు సత్యం, న్యాయం, సమానత్వం కోసం పోరాడుతున్నాము అన్నారు. యంగ్ ఇండియా సీజన్ 5 పోటీలు యువజనులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ప్రతిభను చూపడానికి ఉపయోగ పడతాయన్నారు. యువత డ్రగ్స్ కి బానిసలు కాకుండా ఇటువంటి పోటీలు నిర్వహిస్తున్నామని, యువత తమలోని రాజకీయ నైపుణ్యం పెంచుకోవడానికి ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహిన్ని ఇస్తాయన్నారు. జిల్లాలోని యూత్ కాంగ్రెస్ నాయకులు యంగ్ ఇండియా కార్యక్రమం విజయవంతం లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పాల సత్యనారాయణ రెడ్డి, మతిన్, కుంచం వెంకటేష్, రామ్మూర్తి, తాటి పవన్, మద్దెల జయసూర్య, అంతడపుల శివ, వాంకుడోత్ శ్రీకాంత్, మాలోత్ శివ నాయక్, అల్లెపు రాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి



మేడ్చల్(ప్రశ్న న్యూస్ )స్వామి వివేకానంద 162 వ జయంతి వేడుకలు మేడ్చల్ పట్టణంలో ఆదివారం ఘనంగా జరిగాయి. మల్లికార్జున సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు తరలివచ్చి స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సింగారెడ్డి హరివర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షులు గోమారం రమణారెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ లు కౌడే మహేష్, జాకట దేవరాజ్, బిజెపి నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, ప్రేమ్, వంశి వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలుగా జల్లి శైలజ



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలుగా మాజీ జడ్పీటీసీ జల్లి శైలజ హరినాథ్ ని బిజెపి ఎన్నికల అధికారి మురళీధర్ గౌడ్ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ మాట్లాడుతూ బిజెపి అధిష్ఠానం తనపై నమ్మకంతో అధ్యక్ష పదవి ఇవ్వడంతో మరింత భాధ్యత పెరిగిందని, పదవిగా భావించకుండా భాధ్యతగా భావించి మేడ్చల్ జిల్లాలో బిజెపి మేడ్చల్ మున్సిపాలిటీ అగ్రస్థానంలో నిలిచే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. బూత్ స్థాయి నుంచి పార్టీనీ బలోపేతం చేయడమే తన లక్ష్యం అని తెలిపారు. మేడ్చల్ మున్సిపాలిటీ అభివృద్ధి పైన ఏ సమస్య అయిన ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి, సమస్యను పరిష్కరించే దిశగా బిజెపి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ గోదా రంగనాయకుల కళ్యాణం



ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్ ) శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన గోదా గోష్ఠి మహిళా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గోదాదేవి రంగనాయకుల కళ్యాణం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. కళ్యాణ మహెూత్సవ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, గంట వెంకటేష్ గౌడ్, మేగీ నర్సయ్య తదితరులు పర్యవేక్షించారు. కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనడానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి లను గోదా గోష్ఠి మహిళా కమిటీ, ఆలయ కమిటీ, గ్రామస్తులు మంగళ వాయిద్యాలుచే ఘనస్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ వేద పండితులు బిట్కూరి నవీన్ చారి ఆధ్వర్యంలో బిటుకూరి వేణు గోపాలస్వామి, రాచర్ల దయానంద్ శర్మ, శ్రీ మార్కండేయ టెంపుల్ ఆలయ పూజారి ఉమాశంకర్ పంతులు మంత్రోత్సావాలతో, శాలువాలతో సన్మానించి ఆశీర్వాచనాలు అందించారు. అనంతరం గోదా గోష్ఠి మహిళా కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి తో వారు మాట్లాడుతూ వచ్చే సంవత్సరంలోగా శ్రీ గోదాదేవి కళ్యాణం వరకు శ్రీ వేణుగోపాలస్వామి నూతన ఆలయ నిర్మాణానికి నిధులు ఇప్పించి పూర్తి చేయించాలని వారు విజ్ఞప్తి చేయగా, వారు సానుకూలంగా స్పందించారు. గోదాదేవి కళ్యాణం కోసం కళ్యాణ మంటపాన్ని చూడముచ్చటగా ఆలంకరించి, పెళ్లి పందిళ్లు వేసి భక్త కోటి కూర్చుండి కళ్యాణాన్ని తిలకించడానికి కుర్చీలు వేసి, అంగ రంగ వైభవంగా కళ్యాణాన్ని వేద పండితులు కన్నుల పండగ గా నిర్వహించారు. ఆది శ్రీనివాస్ కేకే మహేందర్రెడ్డి లు గోదాదేవి కళ్యాణాన్ని తిలకించి స్వామి వారి కృపకు పాత్రులయ్యారు. ఈ కల్యాణ మహెూత్సవంలో సిరిసిల్ల గ్రంథాలయాల చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ షేక్ సాబేరా బేగం, వైస్ ప్రెసిడెంట్ గుండాడి రామిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్, పొన్నాల తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ బాయ్ పందిళ్ళ లింగం గౌడ్, బండారి బాల్ రెడ్డి, గుర్రపు రాములు, పందిళ్ళ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పై దాడి చేసిన నక్క

**దాడి చేసిన నక్కను హతమార్చిన గ్రామస్తులు**





ముస్తాబాద్ (ప్రశ్న న్యూస్) అడవిలో ఉండాల్సిన నక్క తెల్లవారుజామునే ఊర్లో ప్రత్యక్షమైంది. పిచ్చి పట్టినట్టు రెచ్చిపోయి మద్దికుంట గ్రామంలో నలుగురు వ్యక్తులపై నక్క దాడి చేసింది. నక్క దాడిలో సూత్రం రాధమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. తెల్లవారుజామున వాకిలి ఉడుస్తున్న సూత్రం రాధా (34), పొలం పనులకు వెళ్తున్న డిటి సత్తయ్య (40), తెర్లుమద్ది కిషన్ (32) లపై నక్క దాడి చేయడంతో గాయాలయ్యాయి. గాయపరిచిన నక్కను నెత్తురు కక్కెల కొట్టి చంపారు గ్రామస్తులు. రాధామ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులు సిరిసిల్ల లోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. గాయపడిన క్షతగాత్రులను మూస్తాబాద్ మండల ఏరియా ఆస్పత్రికి తరలించారు. అడవిలో ఉండాల్సిన నక్క ఊరు మీద ఎందుకు పడిందో, పిచ్చి పట్టినట్టు ప్రజలపై ఎందుకు దాడికి దిగిందో అని ప్రజలు ఆలోచనలో పడ్డారు.

# హిందూ మత ప్రాశస్త్యం కోసం కృషిచేసిన తత్వవేత్త వివేకానందుడు

**- బోర్డ్ మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్**



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) విదేశాల్లో హిందూ మత ప్రాశస్త్యం కోసం కృషిచేసిన తత్వవేత్త ఆశయాలు అనుసరణీయమని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. న్యూ బోయిన్ పల్లి పంప్ హౌస్ సమీపంలో స్వామి వివేకానంద వెల్ ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద వివేకానంద 161 వ జయంతి కార్యక్రమంలో జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ వివేకానందుడు గొప్ప తాత్త్వికు డని అని ఆయన చేసిన బోధనలు ప్రసంగాలు అన్నిమతాల్లో ఏకత్వాన్ని సూచిస్తాయని అన్నారు. రామకృష్ణ మఠాన్ని ఏర్పాటు చేసి యువతకు దిశ నిర్దేశం చేసాడని తెలిపారు. వివేకానంద జయంతిని పురష్కరించుకొని హ్యూమన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రకాష్ భాటియా వృద్దులకు బ్లాంకెట్లు వితరణ చేయగా వీఆర్ హాస్పిటల్ ఎండి. నందకిషోర్ యువతకు టీషర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రి లక్ష్మణ్ రెడ్డి, సంక్షేమ సంగం నాయకులు మద్ది భాస్కర్ రెడ్డి, శశి రాజ్ యాదవ్, దయానంద్ యాదవ్, ముత్యాలు, దాదారావ్. జీతూ యాదవ్, మల్లేష్ యాదవ్, మదు, సుధాకర్, కృష్ణ, కుమార్ వర్మ. రంగా రెడ్డి, వినోద్ కుమార్, జ్యాంప్రకాష్, రాజు పాల్గొన్నారు.

## బిజెపి సీనియర్ నాయకులు బిఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిజెపి బోర్డ్ నామినేటెడ్ సభ్యుడు జె రామకృష్ణ**




సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) కంటోన్మెంట్ మూడో వార్డు మడ్ ఫోర్ట్ డబుల్ బెడ్ రూమ్ ల వద్ద బి జె పి మహిళా మోర్చా, బి జె పి మహంకాళి అధికార ప్రతినిధి బి.ఎన్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా బిజెపి బోర్డ్ నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ హాజరయ్యారు.. రామకృష్ణ మాట్లాడుతూ..సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి అని, మీరు వేసే రంగుల ముగ్గులు మీ జీవితంలో కొత్త వెలుగులు నిండి, అంతా మంచి జరగాలని అన్నారు. ఇందులో పాల్గొన్న మహిళలకు, యువతుల కు ప్రైజ్ లు అందజేసారు. పాల్గొన్న ప్రతి వారికి గిఫ్ట్ అందజేసామని నిర్వాహకులు బి.ఎన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుణ్, మధు, ప్రవీణ్, నీరజ్, పవన్, భాగ్య లక్ష్మీ ,రేఖ, అనురాధ, వినోద, విజయ లక్ష్మి, సవిత, వనిత, స్వాతి, వైశాలి, దీప, నందిని, అనిత తో పాటు మహిళా మోర్చా మహంకాళి జిల్లా నాయకురాలు లు పాల్గొన్నారు.

# పేదల పక్ష పాతి పి జె ఆర్ ఘనంగా పి జె ఆర్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) కార్మిక నాయకుడు, పేదల పక్ష పాతి పిజె ఆర్ జయంతి కార్యక్రమం జేబీఎస్ చౌరస్తాలో ఆదివారము నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి .బి. దేవేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ కార్మిక సంక్షేమం కోసం నిరంతరం పాటు పడ్డారని పేదల పక్షపాతి అని అన్నారు. కంటోన్మెంట్ నాయకులతో ప్రజలతో జనార్దన్ రెడ్డి కి ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలకు చీరలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి బొల్లు కిషన్, జమీల్, ప్రభుగుప్త, అన్నానగర్ మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘం ద్వారా 3.69లక్షల క్వింటాళ్ల వరి ధాన్యం సేకరణ...

- పెద్దపల్లి జిల్లాలోనే అత్యధికంగా వరి ధాన్యం కొనుగోలు చేసిన మంథని సహకార సంఘం
- రూ.82.39కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ
- సన్న రకాలకు క్వింటాల్ కు అదనంగా రూ.500బోనస్ జమ
- కేంద్రాల నిర్వహణకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు, రైతులు, అధికారులకు కృతజ్ఞతలు
- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ( ప్రశ్న న్యూస్ ) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం .. మంథని పరిధిలోని (34) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఈ ఖరీఫ్ 24-25 సీజన్ లో 5237 మంది రైతుల నుంచి 3లక్షల69వేల839.20 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు జరిపి పెద్దపల్లి జిల్లాలోనే ప్రథమ స్థానం లో నిలిచిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఖరీఫ్ 24-25సీజన్ లో మంథని ఏఎంసి, గుంజపడుగు, పవర్ హౌస్ కాలనీ, పుట్టపాక, నాగారం, విలోచవరం, ఎక్లాస్ పూర్, ఖానాపూర్, గోపాల్ పూర్, నాగెపల్లి, వెంకటాపూర్, లక్కేపూర్, మహబూబ్ పల్లి, శ్రీరాంనగర్, గుమ్నూరు, అక్కెపల్లి, మల్లెపల్లి, పోతారం, ఆరెంద, అడవిసోమన్ పల్లి, గంగాపురి, గద్దలపల్లి, చిన్న ఓదాల, బిట్టుపల్లి, గాజులపల్లి, కాకర్లపల్లి, సిరిపురం, నగరంపల్లి, మల్లారం, ఆంగ్లూరు, సూరయ్యపల్లి, కన్నాల, స్వర్ణపల్లి, ఖాన్ సాయిపేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సహకార సంఘం ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు జరిపినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 4983 మంది రైతుల బ్యాంక్ ఖాతాల్లో సుమారు రూ.82కోట్ల 39లక్షల 90వేల 656 జమ అయ్యాయని, మిగతా 254మంది రైతుల చెల్లింపులు రూ.3కోట్ల 35లక్షల 41వేల8 వివిధ దశల్లో ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. అంతేగాకుండా సన్న రకాలు విక్రయించిన రైతులకు క్వింటాళ్ కు రూ.500 రైతుల బ్యాంక్ ఖాతాల్లో అదనంగా జమ అవుతున్నాయని తెలిపారు. వరి ధాన్యం కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేందుకు అన్ని రకాల సహకరించిన ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా సహకార శాఖ అధికారి, పౌర సరఫరాల శాఖ డిఎం, డిఎస్ ఓ, వ్యవసాయ శాఖ అధికారి, సహకార శాఖ మానిటరింగ్ అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు, పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, రైస్ మిల్లర్లు, హమాలీలు, సంఘ సిబ్బంది, కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ శాసనసభాపతి శ్రీపాదరావు స్మారక క్రికెట్ టోర్నమెంట్



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని నియోజకవర్గ పరిధిలోని సంక్రాంతి పండగను పురస్కరించుకొని 14-1- 25 మంగళవారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాద రావ్ గారి స్మారక క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా రామగిరి మండలంలో రాణి రుద్రమదేవి స్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా

1, పోలీస్ టీం
2, పొలిటికల్ టీం
3, ప్రెస్ టీం

ల వారితో క్రికెట్ మ్యాచ్ నిర్వహించడం జరుగుతుందిలిగెలిచిన టీం కి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరుగుతుంది మ్యాచ్ చాలా రసవత్తరంగా జరుగుతుంది. కనుక పోలీసు అధికారులకు, పాత్రికేయ మిత్రులకు, క్రీడా అభిమానులకు, అన్ని వర్గాల నాయకులు, ప్రజలు , అధిక సంఖ్యలో పాల్గొనగలరు.

## బిజెపి మండల అధ్యక్షుడు పంతులు హరీష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



మెదక్ ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని రంగంపేట గ్రామంలో కొల్చారం మండలం బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూల మాల వేసి అందరికీ శుభాకంక్షలు తెలియచేసారు ఈ సందర్భంగా కొల్చారం మండలం బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు ప్రసిద్ధి గాంచిన హిందూ యోగి. అని ఇతని పూర్వ నామం నరేంద్ర నాథ్ దత్తా. రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్వ శాస్త్రములలో సమాజముపై అత్యంత ప్రభావము కలిగించిన ఒక ప్రఖ్యాత ఆధ్యాత్మిక నాయకుడు అన్నారు.

హిందూ తత్వ చరిత్ర, భారతదేశ చరిత్రలలోనే ఒక ప్రముఖ వ్యక్తి. అతిపిన్న వయస్సులోనే రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడు నేటి యువతరం వారి భావనలు ఆశయాలను ఆచరణలో పెట్టడానికి ముందు ఉంటున్నారు అని కొల్చారం మండలం బిజెపి అధ్యక్షులు పంతులు హరీష్ తెలిపారు ఈ కార్యక్రమంలో , కిసాన్ మోర్చా అధ్యక్షులు పల్లె రవికాంత్, ఎస్టి మోర్చా అధ్యక్షులు పూల్ సింగ్ , రంగంపేట బూత్ అధ్యక్షులు గంగరాజు మరియు బొద్దుల సాయి , ఏనుగండ్ల బూత్ అధ్యక్షులు మంగళ్ లింగం , సంగాయిపేట బూత్ అధ్యక్షులు ఆకుల ఆంజనేయులు ,అలాగే మండల సీనియర్ నాయకులు గిరి , వెంకట్ , వడ్ల భాను చారి మరియు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుగ్గిరాల వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు





**మంగళగిరి (ప్రశ్న న్యూస్)** దుగ్గిరాల వన్ సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాల్లో భాగంగా తొలిరోజు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న క్రీడ పోటీలను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మంచికలపూడి సిసిఎల్ చైర్మన్ చల్లా రాజేంద్రప్రసాద్ హాజరయ్యారు. ముందుగా వచ్చిన అతిథులకు పుష్పగుచ్చాలు, మొక్కలను అందించి, స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి దోస్త్ కార్యదర్శి చాగర్లమూడి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. తదుపరి వచ్చిన అతిథులకు మెమొంటోలను అందించారు. అనంతరం ప్రాంగణములకు చేరుకొని రిబ్బన్ కట్ చేసి క్రికెట్, వాలీబాల్ క్రీడలను ప్రారంభించి, క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ ను వేసి,క్రీడలను ప్రారంభించి, వీక్షించారు.అదేవిధంగా వాలీబాల్ వేసి విద్యార్థులను ఉత్సాహ పరిచారు.రెండు రోజులపాటు జరిగే ఈ సంబరాల్లో తొలిరోజు మండల స్థాయిలో జరిగే ఈ క్రీడలకు వివిధ పాఠశాల నుంచి విద్యార్థులు హాజరు కాగా, చిత్రలేఖనం, వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు.మొత్తం క్రీడలకు 30 జట్టులు హాజరయ్యారు.భోగి రోజు 13న రైలుపేట బోసుబొమ్మ సెంటర్ వద్ద భోగిమంటలు, కోలాటాలు, సంస్కృతి కార్యక్రమాలు, హరిదాసు కీర్తనలు, నిర్వహించిన అ నంతరం కాలినడకన ర్యాలీగా కళాశాల ప్రాంగణానికి చేరుకొని, అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రంగవల్లులు, వంటల పోటీలు, గంగిరెద్దుల విన్యాసాలు వంటివి నిర్వహించనున్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు బహుమతులు అందించనున్నారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకట రవి, దోస్త్ అధ్యక్షులు మిక్కిలినేని గాంధీ, ఎంపీపీ షేక్ జబీన్ ,గ్రామ సర్పంచ్ బాణావత్ కుషిభాయ్, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటరావు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ వెనిగళ్ళ శ్రీకృష్ణ ప్రసాద్, దోస్త్ సభ్యులు జంపాల సుబ్బారావు, గద్దె వాసు, వల్లూరు నరసింహారావు, కొండపనేని రవీంద్ర, కొత్త గిరిధర్, ఎద్దు ప్రసాద్, పర్వతనేని హర్ష, జంపాల శివకృష్ణ, నక్క చిరంజీవి, నూకతోటి రవి, గరిక శ్రీనివాస్, పటాన్ జున్ను ఖాన్, మెగావత్ శంకర నాయక్, ఉన్నం బాబురావు, పసుపులేటి బాలబాబు, నన్నేపాగ ప్రభాకర్, బాణావత్ వెంకటేశ్వరనాయక్, శశి, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నెల్లూరు పట్టణంలోని ఏపీ హరిత హెూటల్ ఆకస్మిక తనిఖీ

**- హెూటల్ నిర్వహణలో మెరుగుదలకు సూచనలు**

**- రాబోయే 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు ఆదేశాలు**



**నెల్లూరు (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెూటల్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని 2025 జనవరి 12వ తేదీన, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ నెల్లూరులోని ఏపీ హరిత హెూటల్‌కు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో హెూటల్ నిర్వహణ, పని తీరు తదితర వివిధ అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.తొలుత హెూటల్ కి సంబంధించిన పూర్తి రికార్డులను పరిశీలించారు. ప్రత్యేకించి గత ఆరు నెలల రూమ్ ఆక్యుపెన్సీ గణాంకాలను లోతుగా అధ్యయనం చేశారు. అనంతరం, ప్రస్తుతం జరుగుతున్న హెూటల్ ఆధునికీకరణ పనుల పురోగతిని సమీక్షించి, సంబంధిత అధికారుల నుండి వివరణాత్మక నివేదికను ఇమ్మని ఆదేశించారు. హెూటల్ పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా చైర్మన్ పలు లోపాలను గుర్తించారు. ముఖ్యంగా హెూటల్ రూమ్ ఆక్యుపెన్సీ రేటు 40 శాతం కంటే తక్కువగా ఉండటం ఆందోళన కలిగించే అంశంగా పేర్కొన్నారు. అదేవిధంగా రినోవేషన్ పనులు నిర్దేశిత వేగంతో జరగకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యం, హెూటల్ నిర్వాహణలో గణనీయమైన లోపాలు ఉన్నట్లు గుర్తించారు.ఈ పరిస్థితిని సవరించేందుకు చైర్మన్ బాలాజీ కొన్ని తక్షణ చర్యలను ఆదేశించారు. వాటిలో ప్రధానంగా రాబోయే 15 రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. రూమ్ ఆక్యుపెన్సీని మెరుగుపరచడానికి ప్రత్యేక వ్యూహాత్మక ప్రణాళికను రూపొందించాలని సూచించారు. రీనోవేషన్ పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదనంగా, సిబ్బంది పనితీరును మెరుగుపరచవలసిన ఆవశ్యకతను చెప్పారు.అనంతరం హెూటల్ సేవల నాణ్యతను పెంపొందించి, పర్యాటకులకు మెరుగైన సౌకర్యాలను అందించేందుకు సమగ్ర చర్యలు తీసుకోవాలని చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్శన ద్వారా హెూటల్ నిర్వహణలో మెరుగుదలకు అవసరమైన మార్గదర్శకత్వాన్ని అందించారు.

# స్వామి వివేకానంద స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**- సామాజిక సేవ, దేశ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడంలో నేటి యువత కీలక భూమిక పోషించాలి**

**- ఏఐవైఎఫ్ ,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి**



**కాప్రా (ప్రశ్న న్యూస్)** సామాజిక సేవ, దేశ ఆర్థిక అభివృద్ధిని పెంపొందించడంలో నేటి యువత కీలక భూమిక పోషించాలని, కులాలు, మతాల ఉన్మాదానికి వ్యతిరేకంగా నేటి యువత పోరాడాలని వివేకానంద పిలుపు ఇచ్చారని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర అన్నారు. స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకుని ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ లోని అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. ధర్మేంద్ర, మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ లు సంయుక్తంగా మాట్లాడుతూ యువతకు బలీయమైన శక్తి, సామర్థ్యాలు ఉన్నాయని వారు అన్నారు. యువత విద్య, ఆరోగ్యం, వారి హక్కులను పరిరక్షించడం, హామీ ఇవ్వడం వంటి వాటిపై దృష్టి పెడితే అధిక యువ జనాభా కలిగిన మనదేశం విపరీతమైన వృద్ధిని సాధించవచ్చన్నారు. భారత ప్రభుత్వ నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ విడుదల చేసిన యూత్ ఇన్ ఇండియా 2022 నివేదిక 15 నుండి 29 సంవత్సరాల మధ్య వయస్సు గల పౌరులందరినీ యువతగా భావించిందని, కేంద్ర ఆరోగ్య, కుటుంబ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నివేదిక 2021లో దేశ జనాభాలో యువత 27.2 శాతంగా ఉన్నారని, ఈ వాటా 2036 నాటికి 22.7 శాతానికి తగ్గుతుందని అంచనా వేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువత దేశ భవిష్యత్తు అని చెప్పడంతోనే సరిపోదని, దేశ సమగ్రాభివృద్ధికి పాటు పడినప్పుడే ఆశించిన ఫలితాలు, అనుకున్న లక్ష్యాలను చేరగలమన్నారు. వేగంగా విజయ తీరాలు చేరాలంటే వినూత్న ఆవిష్కరణలు, విశ్లేషణాత్మక నైపుణ్యాలు, విమర్శనాత్మక ఆలోచనలు, జట్టు పని, సమస్య పరిష్కారంతో కూడిన సామర్థ్యాలు అవసరమన్నారు.మన దేశంలో యువతను రెండు సమూహాలుగా వర్గీకరించవచ్చన్నారు. అవి ఒకటి విద్యావంతులై అభివృద్ధి చెందిన వారు, రెండు నిరక్షరాస్యులై అభివృద్ధి చెందని సమూహమన్నారు. మొదటి వర్గం వారు నిరుద్యోగం, విద్యా సమస్యలు, పెరుగుతున్న పోటీ, అవకాశాల కొరత, మానసిక ఒత్తిడి మొదలైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. రెండవ వర్గంలో కొంత మంది చట్టంతో సరైన అవగాహన లేక నేరాలు చేయడం, మాదక ద్రవ్యాల వ్యసనం, బిక్షమెత్తుకోవడం, పేదరికం, అణగారిన జీవితాలు వంటి సమస్యలను ఎదుర్కుంటున్నారన్నారు. రెండవ సమూహంపై అధిక దృష్టి సారించాలన్నారు. చాలా మంది యువత విద్య, ఆర్థిక సహాయం, వ్యవస్థాపక అవకాశాలను పొందలేకపోతున్నారన్నారు. విద్యతోపాటు యువత డిమాండ్ ఉన్న నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ నియోజకవర్గ నేతలు అజీమ్ పాషా, ఇంతియాజ్, పర్వేజ్, మాసం ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రాజ్ కుమార్,

# శ్రీకాళహస్తిలో ఆరుద్ర నక్షత్రం, గిరి ప్రదక్షణ పై సమక్ష సమావేశం



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ఈనెల 13వ తేదీ ఆరుద్ర నక్షత్రం 15వ తేదీ బుధవారం గిరి ప్రదక్షణ సందర్భంగా



శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం కార్యనిర్వణాధికారి టీ బాపిరెడ్డి ఆధ్వర్యంలో దేవస్థానం ఏఈవోలు ప్రధాన అర్చకులు ఉప ప్రధాన అర్చకులతో కార్యనిర్వహణాధికారి కార్యాలయము నందు ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా పర్యవేక్షించాలని దేవస్థానం ఏఈఓ లు అందరికీ ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సిబ్బందికి తగు సూచనల జారీ చేశారు.

# శ్రీకాళహస్తిలో గొబ్బెమ్మ ఉత్సవం







**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు ధనుర్మాసం సందర్భంగా ప్రతిరోజు ఉదయం గొబ్బెమ్మ ఉత్సవ విగ్రహాన్ని పలు రకాల సుగంధ పరిమళ పుష్పాలతో శోభామయంగా అలంకరించి విశేష పూజలు నిర్వహించి దూప దీప నైవేద్యాలను సమర్పించారు. అనంతరం మంగళ వాయిద్యాలు నడుమ ఓం నమశ్శివాయ నామస్మరణ మధ్య గొబ్బెమ్మ గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ ఆలయ అధికారులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారావారి పల్లికి విచ్చేస్తున్న సందర్భంగా తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రాయం నందు కోలా ఆనంద్ ఆత్మీయ స్వాగతం తెలియజేసి అనంతరం కలంకారి వస్త్రామతో సత్కరించి శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదములు అందజేశారు .ఈ సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆత్మీయంగా పలకరించారు.

# శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ నందు సంక్రాంతి వేడుకలు

## రంగ వెల్లుల నడుమ భోగి సంబరాలు

శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వై. కోటేశ్వర బాబు. ప్రధాన కార్యదర్శి పోలూరు హరీష్ రాయల్ అధ్వరంలో సంక్రాంతి భోగి సంబరాలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ప్రెస్ క్లబ్ ముంగిట రంగా వెల్లులు ఏర్పాటు చేసి, భోగి మంటలు వేసి అత్యంత వేడుకగా భోగి సంబరాలు నిర్వహించకున్నారు, ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి హరీష్ మాట్లాడుతూ ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరికి శుభాలు చేకూరాలని, ప్రతి ఒక్కరు సుభిక్షంగా ఉండి ,వారి వారి వృత్తిలో ముందుకు పోతూ ప్రతి ఒక్కరి దగ్గర ప్రశంసలు పొందాలని, వారు తెలియజేశారు. ఇక భోగి సంబరాలు వారి వారి ఇళ్లల్లో ప్రశాంతపు వాతావరణంలో, పర్యావరణాన్ని రక్షిస్తూ భోగి సంబరాలను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సంక్రాంతి నియోజకవర్గంలో రైతన్నలకు పాడిపంటలు తో లాభాలు పొందుతూ వ్యవసాయంలో అధిక దిగుబడి వచ్చి రైతన్నల సుభిక్షంగా ఉండాలని భగవంతున్నీ కోరారు.



# జిల్లాలో యథేచ్ఛగా వన్యమృగాల వేట

**- ముఠాలుగా ఏర్పడి వేటనే వృత్తిగా చేసుకున్న వేటగాళ్లు - ఉచ్చులు, విద్యుత్ తీగలతో వేట**

**సిరిసిల్ల(ప్రశ్న న్యూస్ బ్యూరో)** తెలంగాణలోని అడవి ప్రాంతాలలో అడవి జంతువుల వేట మళ్లీ మొదలైంది. దీంతో వన్యప్రాణాల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వన్యప్రాణుల వేట గుట్టుచప్పుడుకాకుండా యథేచ్ఛగా సాగుతుంది. వేటగాళ్లు కొంతమంది ముఠాలుగా ఏర్పడి ఇదే వృత్తిగా చేసుకుని వన్యప్రాణాలను వేటాడి వాటి మాంసాన్ని విక్రయించి లాభాలు గడిస్తున్నారు. విద్యుత్ తీగలు అమర్చడం, ఉచ్చులు పెట్టడంలో ఆరితేరిన వేటగాళ్లు ఉన్నారు. వేటకు విద్యుత్ వైర్లు అమర్చడం వల్ల మనుషులు చనిపోయిన సంఘటనలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. సంఘటనలు జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు తర్వాత పత్తాకు కూడా కనిపించరు. జిల్లాలో అనేక గుట్టలున్నాయి. గత 30 సంవత్సరాల క్రితం ఈ అడవుల్లో ఎక్కువగా కొండగొర్రె, అడవిపందులు, దుప్పులు, మనుబోతులు, నీలం బోతులు, కనుజులు, జింకలు, అలుగులు, కుందేళ్లు, క్రూర మృగాలైన చిరుత పులి, ఎలుగుబంట్లు తోడేళ్లు, నక్కలు తదితర జంతువులు ఉండేవి ప్రస్తుతం వేటగాళ్ల వేటకు చాలా జంతువులు కనుమరుగైపోయాయి. వేసవికాలంలో దాహార్తిని తీర్చుకోడానికి కుంటలు, చలమలు, వాగులు, వంకల దగ్గరకు జంతువుల వస్తుంటాయి. దీనిని అదునుగా భావించి వేటగాళ్లు ఉచ్చులు, విద్యుత్ తీగలు అమర్చి జంతువులను వేటాడి చంపి వాటి మాంసాన్ని గుట్టుచప్పుడు కాకుండా మండల వ్యాప్తంగా విక్రయిస్తున్నారు. కేజీ రూ.800నుంచి రూ.1000 వరకు విక్రయిస్తుంటారని సమాచారం. ఒక్క ఏదు వల్ల రూ.10 నుంచి 15 వేల లాభం వస్తుంది. ఇంత ప్రాణాంకమైన వేట అటవీశాఖ అధికారుల కళ్లుగప్పి చేస్తున్నారా లేక వాళ్ళ బాధ్యతారాహిత్యానికి, నిర్లక్ష్యానికి వేట జరుగుతుందా అన్నది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడైనా అటవీశాఖ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం పక్కన పెట్టి నిఘాపెట్టి వేటగాళ్లపై చర్యలు తీసుకుని వన్యప్రాణులను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

**- ముళ్ళ పంది(ఏదు)ని హలాల్ చేయించిన వేటగాళ్లు**

జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఏదులను వేటాడి ప్రాణాలతో తీసుకువచ్చి, అందులో ఒక ఏదును మాంసం ప్రియుల కోరిక మేరకు హలాల్ చేయించినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అందుకు సంబంధించిన ఫోటోను "ప్రజా ప్రశ్న"దినపత్రిక ప్రతినిధి సేకరించడం జరిగింది. జిల్లాలో జరుగుతున్న వన్యప్రాణుల వేటకు సజీవ సాక్ష్యంగా ఫోటో నిలిచింది. ఇప్పటికైన అటవీ శాఖ అధికారులు ఏసీ గదులకు పరిమితం కాకుండా ఉద్యోగం పట్ల నిర్లక్ష్యాన్ని పక్కకు పెట్టి వేటగాళ్లపై దృష్టి పెట్టి వన్యప్రాణులను రక్షించాలని జంతు ప్రేమికులు కోరుచున్నారు. రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా ఉన్న ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యంపై ఉన్నత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు

**- ఏ2గా విక్టరీ వెంకటేశ్**

**హైదరాబాద్ (ప్రశ్నన్యూస్)** దక్కన్ కిచెన్ హెూటల్ కూల్చివేత అంశంపై దగ్గుబాటి ఫ్యామిలీకి భారీ షాక్ తగిలింది. దగ్గుబాటి ఫ్యామిలీలో సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టాలని నాంపల్లి కోర్టు తీర్పు ఇచ్చింది. దగ్గుబాటి ఫ్యామిలీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి వారిని విచారించాలని నాంపల్లి 17వ కోర్టు ఫిలిం నగర్ పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఫిలింనగర్ పోలీసులను ఆదేశించింది. కోర్టు ఆదేశానుసారం ఫిల్మ్ నగర్ పోలీసులు దగ్గుబాటి వెంకటేశ్, నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు, ఆయన కుమారులు హీరో రానా, హీరో అభిరామ్ పోలీసులు 448, 452,458,120 బి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**- అసలేం జరిగిందంటే..**

దక్కన్ కిచెన్ హెూటల్ విషయంపై నందకుమార్, దగ్గుబాటి ఫ్యామిలీకి మధ్య వివాదం నెలకొంది. తాను లీజుకు తీసుకున్న హెూటల్ ను దగ్గుబాటి కుటుంబానికి చెందిన వారు కూల్చివేశారంటూ నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించారు. దక్కన్ హెూటల్ వివాదంపై హైకోర్టు ఇదివరకే తీర్పిచ్చింది. తాత్కాలికంగా దాని జోలికి వెళ్లవద్దని హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తూ దగ్గుబాటి ఫ్యామిలీ దక్కన్ కిచెన్ హెూటల్ బిల్డింగ్ ను కూల్చివేయించింది. మరోవైపు ఈ కేసు సిటీ సివిల్ కోర్టులో పెండింగ్ లో ఉంది. ఎలాంటి చర్యలు తీసుకోవద్దని ఆదేశాలిచ్చినా బేఖాతరు చేస్తూ దక్కన్ హెూటల్ కూల్చివేయారని నందకుమార్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాలున్నా పాటించకుండా దౌర్జన్యం చేసి దక్కన్ కిచెన్ హెూటల్ను కూల్చివేసిన దగ్గుబాటి కుటుంబంపై చర్యలకు నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది. దగ్గుబాటి ఫ్యామిలీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టాలని నాంపల్లిలోని 17వ

**- ఎవరీ నందకుమార్.?**

తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో సంచలనం రేపిన ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితుడు నందకుమార్. ఓ స్వామీజీతో కలిసి నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను మొయినాబాద్ ఫాంహౌస్ లో చర్చకు పిలిచి బీజేపీలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేశారని అభియోగాలున్నాయి. ఆయనకు దగ్గుబాటి ఫ్యామిలీకి దక్కన్ కిచెన్ హెూటల్ అంశంపై వివాదం నెలకొంది. తాను ఆ హెూటల్ ను లీజుకు తీసుకుని నిర్వహిస్తున్నానని నందకుమార్ చెబుతుంటే.. అది తమ సొంతమని దగ్గుబాటి ఫ్యామిలీ ఆ ఆస్తులపై చర్యలు చేపట్టింది. 2022 నవంబర్ లో జీహెచ్ఎంసీ సిబ్బంది, కొందరు మనుషులతో దగ్గుబాటి ఫ్యామిలీ దక్కన్ కిచెన్ హెూటల్ ను పాక్షికంగా కూల్చివేసింది. నందకుమార్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించడంతో ప్రాపర్టీపై తేలే వరకు కూల్చివేతలు లాంటి చర్యలు చేపట్టకుండా యథాతథంగా ఉంచాలని ఆదేశాలు జారీ చేసింది. కేసు వేశారు. కోర్టు ఆదేశాలను పట్టించుకోకుండా 2024 జనవరిలో దగ్గుబాటి కుటుంబం దక్కన్ కిచెన్ హెూటల్ ను కూల్చివేసింది. నందకుమార్ నాంపల్లి కోర్టును ఆశ్రయించగా, దగ్గుబాటి కుటుంబంపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాలతో పాటు కోర్టు ధిక్కార సెక్షన్ల కింద దగ్గుబాటి కుటుంబసభ్యులు వెంకటేశ్, సురేష్ బాబు, రానా, అభిరామ్ లపై ఫిలిం నగర్ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.




## బిర్యానీలో బొద్దింక ఉప్పల్ మాస్టర్ చెఫ్ హెూటల్లో

# అపరిశుభ్ర వాతావరణం

**- ఫిర్యాదు చేసిన స్పందించని యజమాన్యం, ఫుడ్ సేఫ్టీ అధికారులు**

**- హైదరాబాదులో కనుమరుగైన ఫుడ్ సేఫ్టీ అధికారులు - బాధ్యత నిర్వహణలో పూర్తిగా విఫలమైన ఫుడ్ సేఫ్టీ అధికారులు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో కల్తీ ఆహారంపై అపరిశుభ్రమైన హెూటళ్లపై దాడులు చేసి చర్యలు తీసుకోవడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారు. పేరుకు గ్రేటర్ హైదరాబాద్ కానీ ప్రతి హెూటల్లో అశుభ్రమైన పరిస్థితి కల్తీ ఆహారం తో వినియోగదారుడు తినాలంటేనే బెంబేలెత్తిపోతున్న పరిస్థితులలో ఉన్నాయి. ఇంత జరుగుతున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోకుండా తూ తూ మంత్రంగా దాడులు చేసి చేతులు దులుపుకుంటున్నారు. హైదరాబాద్ ఉప్పల్ లోని మాస్టర్ చెఫ్ హెూటల్ నుండి తెప్పించిన బిర్యానీలో బొద్దింక రావడంతో కస్టమర్లు ఆందోళన చేశారు. ఉప్పల్ కు చెందిన బాలకృష్ణ అనే యువకుడు ఆన్ లైన్ లో మాస్టర్ చెఫ్ హెూటల్ నుండి స్విగ్గీ ద్వారా వెజ్ బిర్యానీ ఆర్డర్ చేశాడు. ఇంటికి వచ్చిన బిర్యానీ విప్పి తినబోతుండగా , బిర్యానీలో బొద్దింక కనిపించింది. దీంతో ఆందోళనకు గురైన కస్టమర్లు హెూటల్ కు వెళ్ళి సిబ్బందిని నిలదీయడంతో వారు పట్టించుకోకపోవడంతో హెూటల్ ముందు ఆందోళన చేశారు.

హైదరాబాద్ ని హెూటల్స్ నిర్వహించే యజమాన్యాలు అపరిశుభ్రమైన వాతావరణంలో నాన్యత లేని ఆహారాన్ని అందిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేయకుండా నామమాత్రము చలాన్ లు వేసి చేతులు దులుపుకోవడంతో యజమానులకు భయం లేకుండా పోయిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఇలాంటి హెూటల్ లను వెంటనే సీజ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో

# మెరుగైన వైద్యం అందాలి

**వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి**

**మెదక్ పట్టణంలోమాతా శిశు సంరక్షణ కేంద్రం,**

**అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను**

**ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) ఆదివారం నాడు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ మెదక్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్, మాతా శిశు సంరక్షణ కేంద్రం ను ఆకస్మికంగా కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా ముందుగా సిబ్బంది హాజరు పట్టికలు, మందుల స్టాక్ రిజిస్టర్ ,ఓపి రిజిస్టర్ ను పరిశీలించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో అన్ని సబ్ సెంటర్ , పీహెచ్ , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు పీహెచ్ ల వైద్య అధికారులతో, ఏఎన్ఎం , ఆశ లతో ఓపి, గర్భిణీ నమోదు తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారుఅలాగే పీహెచ్ వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి రావాలన్నారు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను రబీస్క్ టీం క్షుణ్ణంగా పరిశీలించి.. వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు ద్రుష్టి పెట్టాలన్నారు ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై %ాతీఅవత్ఞ్అశీఅ% ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు సబ్ సెంటర్ , పీహెచ్ లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు ఈ కార్యక్రమంలో సంబంధిత వైద్యాధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంథని పట్టణంలోని స్వామి వివేకానంద 162 వ జయంతిని ఘనంగా నిర్వహించారు



**మంథని ( ప్రశ్న న్యూస్)** మంథని పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది.ఈ సందర్భంగా డి గంబర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ని యువత స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని, ఆయన మార్గంలో నడవాలని పిలుపునివ్వడం జరిగింది.హిందూ మతం యొక్క గొప్పతనం ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి అని ఆయన మరణించినా కూడా ఇప్పటికీ కూడా ఆయన భావాలు ఆయన ఆలోచనలు మన అందర్నీ మేలుకొలుపుతాయని అన్నారు.స్వామి వివేకానంద విగ్రహాన్ని మంథనిలో నేను పెట్టించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆయన తెలియజేశారు .ఆయన పుట్టినటువంటి భారతదేశంలో నేను కూడా పుట్టడం చాలా గర్వంగా భావిస్తున్నానని .ఈ కార్యక్రమంలో వివేకానంద ఫౌండర్ అండ్ చైర్మన్ బెజ్జంకి డిగంబర్, సీనియర్ న్యాయవాది రగోతం రెడ్డి, సీనియర్ సిటిజన్ బుచ్చన్న గౌడ్ ,ఫిలిం సెన్సార్ బోర్డు మెంబర్ బోగోజు శ్రీనివాస్, కనుకుంట్ల స్వామి, సబ్బని సంతోష్, హర్షవర్ధన్, సంతోష్, అజయ్, అరవింద్, సాయి, నీ లక్షిత్, విశాల్, లిఖిత్, విష్ణు, సూర్య, మని, చరణ్, తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొంగులేటికి

# తృటిలో తప్పిన ప్రమాదం..!



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్)** తెలంగాణ సమాచార, ప్రసారాలు, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. ఆదివారం రాత్రి వరంగల్ నుంచి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద మంత్రి ప్రయాణిస్తున్నకారు టైర్లు రెండు పేలిపోయాయి. దీంతో కారు అదుపు తప్పినా, డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో మంత్రి పొంగులేటికి ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత మంత్రి పొంగులేటి ఎస్కార్ట్ వాహనంలో ఖమ్మం నగరానికి చేరుకున్నారు. ప్రమాద సమయంలో కారులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోపాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్, తుళ్లూరి బ్రహ్మయ్య కూడా ఉన్నారు.

## తెలుగు ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు..!



**హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్)** తెలుగు ప్రజలందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగ భాగ్యాలను అందించే భోగి.. కొత్త కాంతులు తెచ్చే సంక్రాంతి.. కనుమ పండుగలను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలోని దాదాపు కోటి మంది రైతులు, నిరుపేదలు, వ్యవసాయ కూలీ కుటుంబాల్లో ఈ పండుగ కొత్త వెలుగులు తెస్తుందని అన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు పెంచటంతో పాటు వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నగదు సాయం, ఆహార భద్రతను అందించే కొత్త రేషన్ కార్డులు, గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసే నాలుగు సంక్షేమ పథకాల అమలుకు సంక్రాంతి పండుగ నాంది పలుకుతోందని అన్నారు.ప్రతి సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ చేరాలనేది తన సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పన, పారిశ్రామిక రంగాలన్నింటా తెలంగాణ రాష్ట్రం తిరుగులేని పురోగమనం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. స్వేచ్ఛా సౌభాగ్యాలతో ప్రజలందరూ సంతోషంగా తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా సంక్రాంతి పండుగ సంబురాలు జరుపుకోవాలని అన్నారు. పతంగులు ఎగరవేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588